"మీరు శకుంతల కదూ...!" తరచి తరచి చూసి అనుమానం నివృత్తి చేసుకోడానికి అడిగాను —

"హల్లో మూర్తీ, బాగున్నావా! చూడ్లేదు నే నసలు... చాలా మారిపోయావు. బాగున్నావా?" శకుంతల సమాధానం నన్నెంతో ఉత్తేజపరచింది.

"నువ్వేనా కాదా అని 'మీరు' అన్నాను గానీ, ఎక్సెప్ట్ వయసుతో వచ్చే శరీరం మార్పు తప్పించి నేను మామూలుగానే ఉన్నాను. దాదాపు పన్నెండేళ్ళయిందేమో కదూ మనం కలుసుకుని—హౌ ఆర్యూ, శకుంతలా?"

"చూస్తున్నావుగా... ఇలా ఉన్నాను. మీ వాళ్ళంతా కులాసాయేనా?' అడిగింది శకుంతల.

"అంతా ఓకే' అన్నాను.

"ఎక్కడా మీ రుండడం...?" మళ్ళీ నేనే అడిగాను.

"సత్యన్నారాయణపురంలో ...!"

"బస్సింతలో వచ్చేట్టు లేదు. నీ కభ్యంతరం లేకపోతే... కాస్త కాఫీ తాగొద్దామా, శకుంతలా, ఈ లోపల?"

"అభ్యంతరమా! భలేవాడివి మూర్తీ... పద పద కాసేపు అక్కడే కూర్చుని కబుర్లు చెప్పుకుందాం!"

"అంటే, మీ ఇంటికి నన్ను రావద్దనా?" నవ్వుతూ అడిగాను.

"నిజం చెప్పాలంటే అంతే అనుకో...!" అంటూ నవ్వింది శకుంతల.

"సరే, పద! తొందరగా వెళ్ళొచ్చేద్దాం...!" అంటూ ఎదురుగా ఉన్న హోటల్లోకి దారి తీశాం బస్‌స్టాప్‌లోంచి.

* * *

పదహారేళ్ళప్పుడు వదిలేసిన విజయవాడకే ఉద్యోగ రీత్యా ట్రాన్స్‌ఫర్మై రావాల్సొచ్చింది. ఉదయం నుంచి చూస్తున్నాను — తెలిసిన ఊరే అయినా ఎంతో మారిపోయింది! చాలామంది స్నేహితులంతా పొట్ట చేత్తో పట్టుకుని దేశం నలుమూలలకీ వెళ్ళిపోయారు. రాధాకృష్ణ, శాస్త్రీ— ఇద్దరే ఉండిపోయారు బెజవాడలో. వాళ్ళూ ప్రస్తుతానికి ఊళ్ళో లేరు—తిరుపతి వెళ్ళారట...!

చిన్నప్పుడైనా... మా నాన్నగారి ఉద్యోగ రీత్యా ఈ ఊళ్ళో ఉండాల్సొచ్చింది గానీ... లేకపోతే, విజయవాడతో మాకు సంబంధమే లేదు. అంతా కొత్త కొత్తగా కనపడుతున్న వాతావరణంలో శకుంతల కనపడటం... ఎంతో ఉత్తేజాన్నిచ్చింది నాకు —

ఎంత జ్ఞానం శకుంతలకి...? పన్నెండేళ్ళ తరవాత నన్ను చూసీ చూడగానే గుర్తుపట్టింది. ఎంతో ఆశ్చర్యమనిపించింది నాకు.

శకుంతల నా కన్నా అయిదేళ్ళు పెద్ద. బహుశా ముప్ఫయి రెండేళ్ళుంటాయి. మనిషిలో పెద్ద మార్పు లేదు. పాతికేళ్ళకు మించినట్టు కనపడదు. శకుంతల పి. యు. సి. చదువుతూంటే నేను ఫోర్త్‌ఫారం చదువుతుండే వాణ్ణి. విజయవాడ హనుమాన్‌పేటలో మే ముండే ఇంటి కెదురుగా డాబా ఇంట్లో అవుట్ హౌస్‌లో ఉండేవాళ్ళు శకుంతలా వాళ్ళు.

శకుంతల తండ్రిని నే నేనాడూ చూడలేదు. బహుశా తనూ చూసి ఉండదు. శకుంతల తల్లి వంటలూ అవీ చేసి సంసారాన్ని నెట్టుకొచ్చేది...

శకుంతల్ని అన్నాళ్ళ తరవాత చూడటం తటస్థించిందని... అవకాశం దొరికిన ఇరవై నిమిషాల్లో నా గురించీ.... మా ఫామిలీ గురించి తనడిగిన ప్రశ్నలకి నే నిచ్చిన సమాధానాలతో పదినిముషాలు గడిచి పోయింది. అవన్నీ రొటీన్ ప్రశ్నలనిపించాయి నాకు. నా పరంగా నే నడగదల్చుకున్న ప్రశ్న ఇంకా వెనక్కే ఉండిపోయింది. ఇంక జాప్యం అనవసరమని అడిగాను.

"జయంతి ఎలా ఉంది, శకుంతలా?"

అప్పటిదాకా సాధారణంగా ఉన్న శకుంతల నే నడిగిన ప్రశ్నకి దాదాపు దెబ్బ తిన్నట్టనిపించింది.

వెంటనే సమాధానం చెప్పలేదు...

"నిన్నే — శకుంతలా... జయంతి!"

"లేదు, పోయింది!!"

ఒక్క క్షణం గుండె నెవరో పిండేసి నట్టయింది.

"ఇంత చిన్న వయస్సులో...!" మనస్సు తహ తహలాడింది...!

"చచ్చిపోయినా బాగుండేది...!"

"ఛ! అవేం మాటలు, శకుంతలా! సొంత చెల్లెల్ని అలాగేనా నువ్వు దీవించాల్సింది...?" మనస్సు కాస్త కుదుటపడింది.

"నిజం, మూర్తీ... అది చచ్చిపోయినా నే నింత బాధపడేదాన్ని కాదు. లేచిపోయింది ఒక అనామకుడితో...!"

"సో సారీ, శకుంతలా, విన్నవసరంగా బాధపెట్టేనేమో...?" ఒక్క క్షణం టాపిక్ మార్పు బుద్ధేసింది.

"మీ అమ్మగారు..."

"దాటిపోయి సంవత్సరమైంది...!"

"వెరీ వెరీ సారీ, శకుంతలా."

"మరి నువ్వు...!"

"ఏకాకిగా మిగిలిపోయాను— పాలబూత్‌లో సీసాలమ్ముకునే ఉద్యోగం...! నా పొట్ట నేను నింపుకో గలుగుతున్నాను.

"ఆడవాళ్ళు ముగ్గురూ మీరు — ఎలా దాటుకొస్తారో... అనుకుంటుండేది మా అమ్మగారు. చివరికిలా ముగ్గురూ మూడు విధాలుగా అయిపోయారన్న మాట. నిన్ను కలుసుకున్న ఆనందం వెనకాల ఇంత వ్యథ ఉంటుందని నే నూహించలేకపోయాను, శకుంతలా... ఐయామ్ రియల్లీ సారీ!" అన్నాను.

**'మానస'**

ఆ మాటకి నిర్లిప్తంగా నవ్వింది శకుంతల.

"నువ్వెక్కడా ఉండటం, మూర్తీ...!"

"ప్రస్తుతానికి హోటల్లో ఇల్లూ అదీ దొరికితే... మా అమ్మగారూ వాళ్ళూ మళ్ళీ ఇక్కడికే వచ్చేస్తారు. నీకు తెలిసినంతలో ఏదైనా ఇల్లుంటే చూడు, శకుంతలా...!"

"అలాగే—తప్పకుండా!"

నే నెక్కడ ఉండేదీ శకుంతలకి చెప్పాను. బస్సొచ్చే దాకా కబుర్లు చెప్పి శకుంతల వెళ్ళిపోయింది.

అయినా ఆలోచనలు నన్ను వదిలిపెట్టడం లేదు...!

పది, పన్నెండేళ్ళ క్రితం... శకుంతలా, జయంతీ ఎంత సరదాగా ఉండేవారూ?

ఛ! వాళ్ళు సరదాగా ఉండటం కాదు, వాళ్ళని చూసి మేమెంత సంబరపడిపోయే వాళ్ళం...?

ఆ రోజులు స్మృతిలో మెదిలేసరికి... మనస్సు మరింత చివుక్కుమంది!

* * *

శకుంతల ఇల్లు చూసి పెట్టింది నాకు.

అమ్మా వాళ్ళొచ్చేశారు. అప్పుడప్పుడు వస్తూండేది శకుంతల మా ఇంటికి. నాలుగైదు నెలలు గడిచిపోయాయి....!

* * *

"ముప్ఫయి రెండేళ్ళు దాటిపోయాయి — నాకింక పర్మనెంటు ఉద్యోగం ఎక్కడ దొరుకుతుంది చెప్పు...? నా బాధ ఉద్యోగం కోసం కాదు, మూర్తీ... నువ్వు నాకీ సహాయం చేసిపెడితే చాలు" అంటూ విషయం చెప్పి భోరున ఏడ్చింది శకుంతల

"నా శాయశక్తులా ప్రయత్నిస్తాను కుంతలా... బెంబేలవకు! నువ్వు ధైర్యంగా ఉండు ముందు." ఎలా ధైర్యం చెప్పానో నాకే తెలియలేదా క్షణంలో ..!"

* *

"చూడండి — మిస్టర్ సత్యన్నారాయణా!

---

## బిచ్చగాడు

మండుటెండా, గాలివానా
వాడి సొంతం
దుమ్మూ, ధూళీ
వాడి ఆస్తి
చెత్తా, చెదారం
వాడి ఆభరణాలు
ఆకలీ, ఏడుపూ
వాడి దినచర్య
భిక్షాటన
వాడి వృత్తి
పేవ్ మెంట్
వాడి నివాసస్థలం.

—వెంపలి వెంకట శివప్రసాద్



మీతో బాన్‌గా మాట్లాడుతున్నాననుకోకండి సుమా... చిన్న పనుండి పిల్చాను.''

''చెప్పండి!'' అసహనంగా చూశాడు మోటార్ మెకానిక్ సత్యన్నారాయణ.

''శకుంతల నాకు చాలా ఆప్తురాలు. మీమీద తనెంతో ఆశలు పెట్టుకుంది. దయచేసి తన కన్యాయం చెయ్యకండి.'' అర్థించాను.

''ఏమిటి, సార్, మీ ఉద్దేశం...?''

''కాలక్షేపం కోసమే మీ రామెతో స్నేహం చేశారని నే ననుకోటం లేదు కాబట్టి...'' చిరాగ్గా చూశాడు సత్యన్నారాయణ...!

''ఎస్, మిస్టర్ సత్యన్నారాయణా... ఒక ఆడపిల్ల కన్యాయం చెయ్యకండి!''

''ఆడపిల్లా...'' వ్యంగ్యంగా నవ్వాడు సత్యన్నారాయణ.

నాలో కోపం కట్టలు తెంచుకూంది. అయినా, నిలదొక్కుకున్నాను. ''అర్థిస్తున్నాను కదా అని చులకనగా మాట్లాడకండి, సత్యన్నారాయణా...! మీ రామెను చేసుకుతీరాలి!''

''నా వయసెంతో తెలుసా, సార్, మీకు. ఇరవై ఎనిమిది...!''

''నా కనవసరమది. ఆ మాటకొస్తే శకుంతలకీ ఆ పట్టింపు లేదు. అయినా, ఆడపిల్లని అనుభవించడానికి అడ్డురాని వయస్సు పెళ్ళికొచ్చిందా...?''

''మీరు హద్దులు దాటుతున్నారు...!''

''తెలివితేటలు నీ ఒక్కడికే ఉన్నాయనుకోకు. నే నెవణ్ణైనా సహిస్తాను గానీ, మోసం చేసే వాణ్ణి మాత్రం కాదు—శకుంతల కిప్పుడు మూడోనెల!''

''అయితే...!''

''ఇష్టమొచ్చినట్టు పేలూ... నా మంచితనాన్ని,


# జాగృతి

## దీపావళి ప్రత్యేక సంచిక

## పోటీలు

## 1785 రూపాయల బహుమతులు

*** కథల పోటీ :**
బహుమతులు : రు. 500, 300, 200.
కథ 10 అరఠావు పేజీలకు మించరాదు. ఇతివృత్తం సాంఘికమై వుండాలి. అందరూ పాల్గొనవచ్చు.

*** మినీ కథల పోటీ :**
బహుమతులు : రు. 75, 50, 30.
కథ 600 అక్షరాలకు మించరాదు. ఇతివృత్తం సాంఘికమై వుండాలి. అందరూ పాల్గొనవచ్చు.

*** కవితల పోటీ :**
బహుమతులు : రు. 75, 50, 30.
విషయం నిర్మాణాత్మకమై వుండాలి. అందరూ పాల్గొనవచ్చు.

*** వ్యాసరచన పోటీ :**
విషయం: మహిళల సంక్షేమానికి మహిళలు చేయదగిన కృషి.
మహిళలకు మాత్రమే.
బహుమతులు : రు. 100, 75, 50.
4 అరఠావులకు మించరాదు.

*** వ్యాసరచన పోటీ :**
విషయం: నేను మెచ్చిన దేశ నాయకుడు.
బహుమతులు : రు. 50, 30, 20 విలువగల పుస్తకాలు.
10 అంతకులోపు తరగతుల విద్యార్థి విద్యార్థినులకు మాత్రమే, పాఠశాల అధికారుల నుండి సర్టిఫికెట్ జత చేయాలి. 2 అరఠావులకు మించరాదు.

*** కార్టూనుల పోటీ :**
బహుమతులు : రు. 75, 50, 30.
3:2 నిష్పత్తిలో ఇండియన్ ఇంక్‌తో వేయాలి. అందరూ పాల్గొనవచ్చు.

### సామాన్య నిబంధనలు :

* పేజీకి ఒక వైపునే వ్రాయాలి.
* రచన అనుకరణ గాని, అనువాదము గాని కాదని, ఇంతకుముందు ప్రచురణ కాలేదని, మరో పత్రికకు పంపలేదని హామీ జతచేసి పంపాలి.
* సంపాదకులదే తుది నిర్ణయం. వీనిపై ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు. బహుమతి పొందని వాటిలో సాధారణ ప్రచురణకు కొన్ని స్వీకరించగలము.
* కవరుపై పోటీ పేరు స్పష్టంగా వ్రాయాలి.
* పోటీకి పంపిన రచనలు త్రిప్పి పంపబడవు. స్టాంపులు జతచేసి పంపనక్కరలేదు.
* అన్నిరకాలైన రచనలు పంపవలసిన తేదీ : 31—8—78

పంపవలసిన చిరునామా :

సంపాదకులు
జాగృతి
P. B. 363
విజయవాడ-2.

SAVITA

సహనాన్ని పరీక్షించకు. అయినా, శకుంతల మొహం చూసి చెబుతున్నాను.. సత్యన్నారాయణా, నువ్వు శకుంతల్నన్యాయం చెయ్యకుండా ఉంటే... పైవాడి కాళ్ళు నేను పట్టుకుని నిన్ను ప్రొమోట్ చేయిస్తాను. మీ రిద్దరు దర్జాగా బ్రతకచ్చప్పుడు.'' బ్రతిమాలాను.

"చూడండి, మూర్తి గారూ... అధిక ప్రసంగం కట్టిపెట్టండి. మీరు మరో మాట మాట్లాడితే, శకుంతల కన్యాయం చేసింది ముమ్మూర్తులా మీరే అని పదిమంది చేతనే కాదు, శకుంతల చేత కూడా అనిపించేస్తాను. నే తలుచుకుంటే జరగం దంటూ లేదు. తెలివితేటలు మీ ఒక్కరికే ఉన్నాయనుకోకండి!

పెళ్ళీ పెటాకు ల్లేకుండా... అందిన ప్రతివాడికీ గాలం వేసే... 'నూట పదకొండో హ్యాండ్'ని కట్టుకునేంత మూర్ఖుణ్ణనుకున్నారా నేను...?'' అంటూ విసురుగా వెళ్ళిపోయాడు సత్యన్నారాయణ.

శకుంతలకేం చెప్పాలో పాలుపోలేదు నాకు. ఆ తరవాత రెండు మూడు సార్లు ప్రయత్నించి చూశాను సత్యన్నారాయణని —

నిష్ప్రయోజనం..!

"గడ్డితినే మనుషుల్ని మనమేం చెయ్యలేం, మూర్తీ! ఊరుకో ఇంక. అంతా నా స్వయం కృతాపరాధం...!" శకుంతలే వారించింది నన్ను చివరికి... ఒక నెల రోజుల తరవాత.''

అదే ఆఖరిసారి శకుంతల్ని చూడ్డం...

ఆ మర్నాడు కుంగిపోయాను— పిడుగులాంటి వార్తకు 'ఎండ్రిన్ త్రాగి శకుంతల ఆత్మహత్య చేసుకుందని' విని.

* * *

జంషెడ్‌పూర్‌లో క్వార్టర్స్ కనుక్కోడం పెద్ద కష్టమనిపించలేదు. బయట బోర్డు చూశాను— వి. వేలాయుధన్ అని ఇంగ్లీషులో రాసుంది.

కాలింగ్ బెల్ నొక్కాను, తలుపు తెరుచుకుంది.

"నువ్వా, మూర్తీ! రా...రా! బాగున్నావా ఎన్నాళ్ళందో నిన్ను చూసి, జయంతి ఆప్యాయంగా ఆహ్వానించింది.

చూసీ చూడగానే శకుంతలా నన్నలాగే పలకరించింది. ఈఆడవాళ్ళకింత గుర్తెక్కడుంటుందో? చాలా ఆనందించాను.

జయంతి నలా చూస్తూ నవ్వుతూ సోఫాలో కూర్చుండిపోయాను.

"ఎంత మారిపోయావు, జయంతీ...!"

"ఆ మాటకొస్తే నువ్వు మారలేదా...?"

"మరి నన్ను చూడగానే గుర్తు పట్టావు కదా...!"

"గుర్తు పట్ట లేనంత మార్పు మనిషి కెప్పుడొస్తుందో తెలుసా?"— అర్థోక్తిగా నవ్వింది జయంతి!

కొంచెం ఇబ్బందిగా నవ్వా న్నేను.

"ఇరువాని ఈ ఒళ్ళు నా కోసం ఎవరొస్తారు, మూర్తీ, నీలాంటి ఆత్మీయుల తప్పించి...?"

జయంతిలోని ఆ అనుభూతికి ముచ్చటేసింది నాకు.

జయంతిని ఆపాదమస్తకమూ పరికించి చూడటంలో సభ్యత అడ్డుపడలేదు. చిన్ననాటి ఆత్మీయ నేస్తం... చిలిపి చిలిపిగా అల్లరిచేసే జయంతి ఈ నాడు బాధ్యత గల గృహిణి! అసలు తనింటికి వచ్చానా అనిపించిందిం...!

పిచ్చాపాటీ కబుర్లు సాగిపోయాయి. శకుంతల విషయం తనెత్తలేదు. పరిస్థితి తనకి తెలియందైనప్పుడు అగ్ని గోళాలు పేల్చి... తన్ని ఖిన్నురాలు చెయ్యడం నా చేతనవలేదు. అందుకే ఆ ప్రసక్తి తీసుకు రాలేదు —

"నే నిక్కడున్నానని నీ కెలా తెలుసు, మూర్తీ" రగంట కబుర్లలో నన్ని బ్బందిలో పెట్టింది దొక్కటే ప్రశ్న...

"ఆమాత్రం తెలుసుకోలేనా, జయంతీ...?" నా జవాబు నలా గాలిలోకే వదిలేశాను.

"చూశావా కబుర్లలో పడి... కాఫీ ఇవ్వడమే మర్చిపోయాను" అంటూ గబగబా లోపలి కెళ్ళి కాఫీ, బిస్కట్లూ తెచ్చి ఇచ్చింది.

"వేలాయుధన్ గారు ఎన్నింటికి వస్తారు ఫ్యాక్టరీ నుంచి...?"

"మామూలుగా అయితే... మరో గంటలో, నాలుగున్నర కల్లా వచ్చేస్తారు. ఇవాళ టౌన్లో కెళ్ళొస్తానన్నారు. ఎనిమిదింటి కల్లా వచ్చేస్తారు...!"

"వెరీ నైస్! వచ్చినందుకు ఆయన్ని చూసే వెళ్తాను."

"అదేమిటి—అప్పుడే వెళ్ళిపోతావా? కుదర్దు— రాత్రి భోజనం చేసి రేపు వెళ్దువు గాని. నామీద అభిమానం కొద్దీ ఎంతదూరం నుంచి వచ్చావో... ఇన్నేళ్ళకు తరవాత నిన్ను కలుసుకున్న ఆనందాన్ని అయిదు నిమిషాలకే పరిమితంచెయ్యకు మూర్తీ...!"

"ఇబ్బంది పెట్టేస్తున్నావు, జయంతీ!"

"నీకు కలిగే ఏ ఇబ్బందైనా నాకు ఆనందం! సరేనా?" అర్థయుక్తంగా నవ్వింది జయంతి.

"నీతో మాట్లాడ్డమంటే చాలా జాగ్రత్తగా ఉండాలి!"

"ఉండాల్సిన జాగ్రత్తలో సు న్నేనాడో ఉన్నావుగా!"

ఛెళ్ళున దెబ్బ కొట్టినట్లైంది!

సూటిగా జయంతి కళ్ళలోకి చూశాను—

గలగలా నవ్వేసింది!

నేనూ నవ్వేశాను....

జయంతిలో నేను లైక్ చేసే దిదే!

"నిన్ను మళ్ళీ చూడగలననుకోలేదు, మూర్తీ— నే న్నిజంగా అదృష్టవంతురాల్ని!"

నవ్వాను—ని న్నీక్షణంలోనూ నే మర్చిపోలేదు, జయంతీ...!" అన్నట్టు.

"ఐ లైక్ యూ ఇన్ మై ఓన్ వే!" సూటిగా కళ్ళలోకి చూస్తూ అంది జయంతి. మరోసారి ఇబ్బందిలో పడ్డాను. నా సమాధానం మళ్ళీ నా చిరునవ్వే!

* * *

భోజనానంతరం శకుంతల విషయాన్ని ప్రస్తా



# "ఆర్షధర్మ నిష్ఠాగరిష్ఠులు శ్రీ బులుసు వి. ఎస్. ఎస్. మణి"

శ్రీ గణపతి సచ్చిదానంద స్వామిజీ మద్రాసు వచ్చి అంతర్జాతీయ యాత్రకు వెడుతూన్న సమయం.

మద్రాసులో మైలాపూర్‌లోని శ్రీ గణపతి సచ్చిదానందస్వామివారు నిర్మించిన సచ్చిదానంద జ్ఞానబోధ మందిరంలో పత్రికల వారితోనూ, అభిమానులతోనూ గది కిటకిట లాడుతూంది.

గణపతి ముని ప్రవేశంతో ఏదో చెప్పలేని నిండుదనం ఆవరించింది.

వారు ఏం పలికినా, ఏం అనుకున్నా పక్కనే ఉన్న ఒకానొక వ్యక్తిని చూస్తూ మాట్లాడుతున్నారు.

ఆయనను చూస్తే వేద ధర్మ నిష్ఠాగరిష్ఠుడులా అనిపించారు.

ఆయనే శ్రీ బులుసు వి. ఎస్. ఎస్. మణి—ఆత్మీయులు "మణి"గా రంటారు.

అక్కడ చూశాను ఆయనను.

ప్రాచీన సంస్కృతి మీద, ప్రాచీన ఆర్ష ధర్మ సంప్రదాయం, సంస్కృతుల మీద గాఢమైన నమ్మకం. ప్రతి పలుకూ అదే పలికింది—అందరినీ ఆ నాడు ఆకర్షించిన వ్యక్తి శ్రీ మణిగారు.

కళాపోషణ, సాహిత్యపోషణ ఆ వంశంలో అంటే బులుసువారికి—వారసత్వంగాలభించినసంప్రదాయం.

ఆత్మీయులుగా భావించినవారికి కొండంత అండగా కైదండలా నిలబడ్డం వెన్నతో పెట్టిన విద్య.

కొత్తా ఇండస్ట్రీస్ అభివృద్ధిలో, బిహైవ్ ఇంజనీరింగ్ వర్క్స్‌లో, అన్నింటినీ మించి ఇండియన్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టరుగా మంచి అనుభవజ్ఞులుగా పేరు గడించుకుని, చెన్నపురి ఆంధ్ర ప్రముఖులుగా ఉన్న మణిగారు అనేక సంస్థలకు తలలో నాలుక.

ఇప్పుడు మద్రాసులోని హిందూస్థాన్ వాణిజ్య మండలికి 1978—79వ సంవత్సరానికినూతనాధ్యక్షులుగా ఎన్నిక కావడం అభినందనీయం. నూతన బాధ్యతలను స్వీకరించిన శ్రీ మణిగారికి మా అభినందనలు *

వించదల్చుకునాను... బాగా ఆలోచించాను. నేనే కాదు, దాదాపు శకుంతల కూడా క్రొత్త మనిషే వేలాయుధన్‌కి. అప్పుడు జయంతితో పాటు అతన్ని కూడా ఇబ్బందిలో పెట్టిన వాణ్ణా తానేమో నని పించింది.

అందుకే నెమ్మదిగా...ఇప్పుడే ఆ టాపిక్ అటు వైపు మార్చదల్చుకుని అడిగాను:

"శకుంతల ఎక్కడుంటోంది, జయంతీ!"

"ఇంకెక్కడా... బెజవాడలోనే!"

"పెళ్ళీ... అదీ...? '

"చేసుకోలే దింతదాకా!"

"తరుచు ఉత్తరా లొస్తుంటాయా — చాలా కాలమైంది తన్ని చూసి! ఈ మధ్య నువ్వటు వెళ్ళడం గానీ... తనిటు రావడం గానీ జరగ లేదా?"

"నేను లేచిపోయి పెళ్ళి చేసుకు నిక్కడి కొచ్చి సెటిలై పదేళ్ళయిపోయింది. ఈ పదేళ్ళలో నే నెక్కడికీ కదల్లేదు. ఎవరూ ఇక్కడికి రాలేదు!"

"మరి మీ అమ్మగారూ...?"

"బెజవాడలోనే ఉంది శకుంతల దగ్గర...!"

నిన్న, మొన్న పోయిన శకుంతల సంగతే కాదు, రెండేళ్ళ క్రిత తల్లిపోయిన సంగతే తెలీదు జయంతికి.

జయంతి పొజిషన్‌కీ... అమాయకత్వానికీ విపరీతంగా జాలేసింది నాకు.

చావు కబు ర్లెలా చెప్పాలో నా కా క్షణంలో స్ఫురించలేదు —గట్టిగా నిట్టూర్చాను.

"జస్ట్ రిలాక్సవు, మూర్తీ.... ఇప్పుడే వస్తాను, స్టౌ మీద బియ్యం పడేసి!" అంటూ వంటింట్లోకి వెళ్ళిన జయంతి వైపే చూస్తూ కూర్చున్నాను.

* * *

"............"

"బహుశా నీ గురించి నీకే తెలియని కొన్ని విషయాలు చెప్పనా, మూర్తీ?" తుళ్ళిపడి చూశాను.

నా జవాబు తన కనవసరం అనిపించినట్టుంది. "ముందు ఇంకో కాఫీ త్రాగు — బోర్ కొట్ట కుండా ఉంటుంది!" అంది కాఫీ అందిస్తూ.

అప్పటికీ నే నడగలేదు—'ఎస్' అనలేదు.

జయంతే చెప్ప నారంభించింది...!

నిజానికి నే కోరుకున్నదీ... ముచ్చట పడుతున్నదీ అదే!

* * *

"పుట్టి పదమూడు, పధ్నాలుగేళ్ళు పెరిగేదాకా జీవితం గురించి ఆలోచించాల్సిన అవసరం నా కెంత మాత్రమూ లేకపోయింది. తెలిసి కోరుకునే దాన్నో, తెలియక కావాలనుకునేదాన్నో నాకే తెలీదు గానీ... పౌడర్లనీ, స్నోలనీ, లిప్‌స్టిక్‌లనీ... రంగు రంగుల డ్రస్సులనీ, రకరకాల షోకు వస్తువులనీ— అన్నీ మా ఆర్థిక పరిస్థితికి మించినవి గానూ... ఒక కోణం లోంచి చూస్తే... ఎదుటివాళ్ళకు నేను 'ఒక రకమైన మార్గాన్ని' కోరుకునేట్టు గానూ ఉండేవి నా చేష్టలు!

నాకేకాదు..ఏ ఆడపిల్లకైనా పదమూడు, పధ్నాలుగేళ్ళ నుంచే తెలిసొందేమో జీవితం అంటే!

అయితే... చిన్నప్పటి నుంచీ ఆడుకున్నాం.. పాడుకున్నాం — అంతే అదో అనుభూతి. నాది!

సహజంగా నేను దూరంగా మెలగాల్సిన టైమ్‌లో ఆ సంకోచం లేకుండానే ప్రవర్తించాను నీ పట్ల."

చెబుతూ చెబుతూ ఆగిపోయి, సూటిగా నా కళ్ళ లోకి చూసింది జయంతి.

"పదహారు సంవత్సరాల వయసులో... నువ్వు న న్నా రోజు హటాత్తుగా వాటేసుకుని ముద్దు పెట్టుకున్నప్పుడే, ఆ క్షణంలో ఉక్కిరి బిక్కిరై నే నేం చెయ్యలేకా... తెలుసుకోలేకా ఉండిపోయినా.పారిపోయిన ఆక్షణంలో తెలుసుకోగలిగాను.. నేను నోరు విప్పే లోపల నువ్వు నీలో ఆ కోర్కె ఆనాటిది కాదని...!

నిన్ను వారించాలనా... ప్రోత్సహించాలనా—దేనికి నేను నోరు విప్పబోయింది అన్నది మీమాంసగా మిగిలిపోయి ఉండేది...కొన్ని కొన్ని అనూహ్యమూ, అవ్యక్తమూ అయిన నా మానసిక పరిస్థితులేమిటో ఆ క్షణంలోనైనా నాకు తెలిసి రాకపోతే!"

తప్పు చేసిన వాడిలా చూడబోయాను ... లేని నవ్వు తెచ్చిపెట్టుకుంటూనే!

నా పరిస్థితి అర్థం చేసుకున్న జయంతి చిరునవ్వు నవ్వింది.

"మూర్తీ, నన్ను పెళ్ళి చేసుకుంటావా?" నాకు తెలుసు— డెఫెనిట్‌గా నీకు అర్థం కాని దేదో ఆ క్షణంలో మాట్లాడేస్తున్నానని.

వెంటనే సమాధానం ఇవ్వలేకపోయినా... నీ కళ్ళ లోని ఆత్మీయత నన్నెంతో ఆహ్లాదపరచింది—అది చాలు నాకు!

అయితే..క్రితంరోజు సంఘటనతరవాత నువ్వు పారిపోయిన దానికి రెట్టింపు వేగంతో వెంటనే పరుగెత్తిన ఆ క్షణంలో అర్థమైంది నీ మానసిక పరిస్థితి...!

నిజం, మూర్తీ! నీలా ముగ్గురు అక్కయ్యలూ... అయిదుగురు పెళ్ళి కాని అన్నయ్యలూ తరవాత ఇంట్లో చిట్టచివరి వాడిలా నేనే నీ పరిస్థితిలో ఉంటే... అభిమానం సంగతి దేవుడెరుగు, ఇందాకటి ప్రశ్నకి... సమాధానంగా భోరున ఏడ్చేసి ఉందును —

ఎదురుగా ఉన్న జయంతి అస్పష్టంగా కనపడేదాకా నాకు తెలీదు, నా కళ్ళు ఉన్నట్టుండి చెమర్చాయని.

"సంప్రదాయంలో... తాహతులో... ఒక సాటి వాళ్ళం అని కలలో స్ఫురించినా... జీవితకాలం నీ కోసం కాచుకూర్చునేదాన్ని! నేనూ ఆశాజీవినే కాబట్టే, ఒకొక్కప్పుడు మధురమైన భ్రమలో నే తూలిపోవాల్సొచ్చినా, యథార్థం... జీవితం 'జాగ్రత్త సుమా' అంటూ హెచ్చరించే సరికి వెనక్కి తగ్గిపోయేదాన్ని.

ఆ తరవా తేం చెయ్యాలి అన్నది గట్టిగా స్ఫురించకపోయినా, అలా తగ్గడమే జీవిత గమ్యం అని నే నేనాడూ అనుకునేదాన్ని మాత్రం కాదు.

ఇంక నీ గురించే పోయింది... నా గురించి చెప్పమంటావా?" నవ్వుతూ కొన్ని క్షణా లలా ఉండిపోయింది జయంతి.



నేను నోరు విప్పలేదు. ఒకటో క్లాసు కుర్రోడ్లా అలాగే ఉండిపోయాను.

"అప్పట్లో మా పరిస్థితి ప్రతిక్షణం నన్ను ప్రశ్నలతో ముంచెత్తేది. నేను మనసారా కోరుకుంటున్నది అందుబాట్లో లేదు. రాజీపడి జీవితంలో సెటిలౌదా మన్నా కలిసిరాని పరిస్థితులు... నీకు తెలిసే ఉంటుంది. రాధాకృష్ణ, శాస్త్రి చెప్పే ఉంటా రెప్పుడైనా... మళ్ళీ నీకు తారసపడుంటే!

మీరు బదిలీ అయిపోయి వెళ్ళిపోయిన తరవాత రాధాకృష్ణ దాదాపు ఎప్పుడూ మా ఇంట్లోనే ఉండేవాడు.

సినిమాల కనేవాడు. షికార్ల కనేవాడు— వెళ్ళే దాన్ని! నా స్వార్థం వాది. అమ్మ పట్టించుకునేది కాదు. అక్కయ్య కవంటే మంట!

'సరదాగా భీమిలిపట్నం వెళ్ళి రెండ్రోజులుండొద్దామా' 'జయంతి' అన్నప్పుడు దొరికింది అవకాశం అని అడిగాను.

'రాధా' నన్ను పెళ్ళి చేసుకంటావా? అని—

మళ్ళీ ఈ నాటికీ కనపడలేదు రాధాకృష్ణ!

ఆ తరవాత శాస్త్రి తారసపడ్డాడు—

శకుంతల నన్ను చూస్తేనే అసహ్యించుకునేది... ఒళ్ళు క్రొవ్వి ప్రవర్తిస్తున్నాననేది. నేనేం బదులు చెప్పేదాన్ని కాదు! అమ్మ మామూలే!

'మనిద్దరికీ వయసొచ్చింది—కోరికలే మిగిలిపోయాయి — అవే కదా మనక్కావలసింది?' తన ఆంతర్యాన్నలా వ్యక్తపరచి ఒకటో నంబర్ రైటర్ అనిపించాడు శాస్త్రి.. ఒక నాలుగైదు నెలల తరవాత!

విచ్చెన్నెక్కి పోతే పోనీ... మామూలు గళ్ళు పడితే చాలు—కానీ పందెం పందెంలో పాములు...! ఛ, ఏమిటీ వైకుంఠపాళీ? నా మీద నాకే అపనమ్మకం పుట్టింది. దాంతో అసహ్యం... చికాకూ బలంగా చోటు చేసుకున్నాయి —

కొన్నాళ్ళకి అదృష్టంగా వేలాయుధన్ తారసపడ్డాడు వైజాగ్‌లోనే మా ఫ్రెండ్ వాళ్ళింట్లో!

'ఆర్నెల్లైందిగా... మళ్ళీ ఇంకొకడన్న మాట! అందులో వెరైటీ... అరవ్వాడు' — శకుంతల వ్యంగ్యం నా కోపాన్ని తారస్థాయికి తీసుకెళ్ళింది.

'అవును. కొత్త కేసే. ఏం? నీ క్రైల్స్ కడ్డొస్తున్నానని ఈర్ష్యగా ఉందా' అన్నాను కావాలని.

చెంప పగిలేట్టు కొట్టింది. కుమిలి కుమిలి ఏడ్చాను...!

'అది కాదు, జయా...!' ఒక గంట తరవా తొచ్చి సముదాయించబోయింది శకుంతల.

అవకాశం దొరికిం దనిపించింది ... అందుకున్నా నిక.

'చూడక్కయ్యా... నువ్వు కొట్టావని నే నేడవటం లేదు. పెద్దదానివయ్యుండీ నీకు జ్ఞానం లేకపోయిందే నన్న బాధ నన్ను కుంగదీస్తోంది. నీ తత్వానికీ... నా మానసిక ప్రవృత్తికీ సహస్రం తేడా! అయితే, నలుగురి చేతా 'సెహబాష్' అనిపించుకోగలిగినా నీదుట్టి ఆత్మవంచన...'

నిజమే — ఒప్పుకుంటాను —

కొన్ని కొన్ని నియమాలూ... పద్ధతులూ ఆడదానికి ఉండితీరాలి!

కానీ, ఎప్పుడూ?

అవి సాగుతాయి అన్న పరిస్థితులూ, నమ్మకం ఉన్నప్పుడే!

అమ్మా... నువ్వూ... నేనూ—మనం ముగ్గురం; ముగ్గురం ఆడవాళ్ళమే!

అదీగాక... మన మేనాడూ అలా ప్రవర్తించ లేదూ... ఆ అనుభూతిని మించి ఆలోచించ లేదూ గానీ... ఊళ్ళో నలుగురికీ తెలిసిన నిజం నీకూ నాకూ కూడా తెలుసుగా!

మనిద్దరికీ అమ్మ మాత్రమే కదా... అమ్మ!—

'జయా!' గట్టిగా అరవబోయింది శకుంతల.

'మధ్యలో మాట్లాడకు. నే చెప్పింది విను; కాదూ, అర్థం చేసుకో, అక్కయ్యా!

అమ్మ మనల్ని కని, పెంచింది. పెంచుతోంది ...ఇంకా పెంచగలదు — అంతే! అంతకుమించి


ఆంధ్రా యూనివర్శిటీ స్వర్ణోత్సవాలలో కళాప్రపూర్ణ బిరుదునందుకున్న
సుప్రసిద్ధ రచయిత్రి కళాప్రపూర్ణ **లత**కు మా శుభాభినందనలు!

కళాప్రపూర్ణ **లత** సాహిత్యం:

| | రూ.-పై |
|---|---|
| రవధూళి | 8-00 |
| స్వర్ణ కమలం | 7-00 |
| లీలావతీ వీలునామా | 6-00 |
| రాజభవనం | 7-00 |
| మనం మారాలి | 8-00 |

వర్ధమాన ప్రసిద్ధ రచయిత్రి
**వల్లమన్నాటి లక్ష్మీ ప్రసన్న** రచనలు:

| | |
|---|---|
| సంధ్యారాగం (ప్రగతి సీరియల్) | 9-00 |

| | రూ.-పై |
|---|---|
| మెరుపుతీగ (ప్రగతి సీరియల్) | 8-00 |
| నవజీవనం | 10-00 |
| సుందర స్వప్నాలు | 8-00 |

**జొన్నలగడ్డ లలితాదేవి** రచనలు:

| | |
|---|---|
| ఓ రాధ కథ | 6-00 |
| ఒడ్డుకు చేరిన / ఒంటరి కెరటం | 6-00 |
| భామినీ బ్రహ్మచారి | 5-00 |

మహిళాలోకాన్ని విశేషంగా ఆకర్షిస్తున్న మా ప్రచురణలు
మహిళలే కాకుండా కుటుంబ సభ్యులందరూ చదువదగ్గవి!
✻ పై పుస్తకాలలో మీరు ఏ రెండు పుస్తకాలకు M.O. పంపిన పోస్టేజి ఉచితం!

Bachi

# నాగేశ్వరీ పబ్లికేషన్స్
సూర్యారావు పేట, విజయవాడ-520002.